
SARANGADHARA
సారంగధర
A star combines production

న ట వ ర్గ ము.

అద్దంకి	—	రాజరాజు
కనకలింగేశ్వర రావు	—	సారంగధర
పులిపాటి	—	సుబుద్ధి
ఆకుల	—	మీననాథ
కొచ్చర్లకోట	—	మతిమంత
శ్రీరంజని	—	రత్నాంగి
శాంతకుమారి	—	చిత్రాంగి
బాలామణి	—	చంద్రసేన
రాముడు	—	హేమ

ఇంకను వెలాదినటులు

ఫొటోగ్రాఫి	....	ఆర్. ఏ. కాంబళే
రికార్డింగి	....	మెనూకాటీరెక్
మ్యూజిక్	....	మారుతి సీతారామయ్య & ఆకుల నరసింహా రావు
ఆర్టు డైరెక్షన్	....	టి. వి. యస్. శర్మ
కని	....	తాపీ ధర్మారావు
పద్యములు, పాటలు	....	వేమూరి సుందరరామయ్య శర్మ

డైరెక్షన్

పి. పుల్లయ్య బి. ఏ.

ప్రొడక్షన్ సూపర్విషన్

ఏ. రామయ్య, బి. ఏ., డి. ఐ. సి., (లండన్).

సారంగధర

రాజ్యభోగము లెన్నియుండిన నేమి, సంతాన హీనులగు రాజరాజు రత్నాంగులకు జీవితమే దుఃఖమయమయినది. మీననాథ సిద్ధుడు పుత్రవతులగుదురని దీవించిపోయెను. సిద్ధవతంసుల దీవనలద్భుతములు కదా. అచిరకాలముననే సారంగధరుని కృపచేత వారికి కుమారుడు కల్గెను. యువరాజునకు సారంగధరుడనియే నామకరణ మొనర్చిరి.

యుక్తవయస్కుడగునంత సారంగునకు రాజనరేంద్రుడువివాహ ప్రయత్నము లొనరింపసాగెను. దేశదేశముల రాచకన్నియల చిత్ర పటములు దెప్పింపబడినవి. రత్నాంగి కుమారునకు చిత్రపటముల జూపించుచు వత్సరాజుకుమారియగు చంద్రసేన యందలి గృహాలక్ష్మి కళల కచ్చెరువంది, తనమదికెవరు పస్తురో చెప్పుమన, తల్లి యభిప్రాయ మున కనుగుణ్యముగనే సారంగు డియ్యకొనియెను.

వృద్ధరాజు చిత్రపటముల జూచుచు, భోజరాజతనయ యగు చిత్రాంగి రూపమునకు తన్మయుండై అట్టి సౌందర్యరాశిని తానే వివాహమాడ నిర్ణయించుకొని తీరని తమకమున, పటమును మాటయే మరచి ముద్దిడుచుండ, సారంగుడు తండ్రి దర్శనార్థమై వచ్చుట తటస్థించినది. అంతలో తనయుని రాక నిశ్చేష్టత లజ్జనొందింప వృద్ధరాజు ముఖమున, లేని నగవు తెప్పించుకొనుచు, చిత్రాంగిపటమును మరుగు పఱచి తక్కినపటములలోని రాచకన్నియలలో కోరుకొమ్మనుటయా? కామాంధుడగు తండ్రిచెయిదముల నెఱుంగజాలని పవిత్రహృదయుడగు సారంగుడు చంద్రసేననే పేర్కొనియెను.

భూమరోత్తముడు తెచ్చిన సారంగుని పటమునుజూచినదే తడవుగా, చిత్రాంగి విరహోత్కలికయైనది. అదశలోనున్న, తనతండ్రి రాజరాజునే వివాహమాడవలయు నన్నంతనే నిలువున నీరైపోయినది చిత్రాంగి.

సారంగధర చంద్రసేనలకు, చిత్రాంగీ ఖడ్గములకు వివాహము లైనవి. సారంగునిపై చిత్రాంగికిగల ప్రణయము నానాట వృద్ధిపొందుచునేయున్నది.

రాజనరేంద్రుడు వేటకై పోయియుండెను. సారంగుని పావురము చిత్రాంగి సౌధోపరిభాగమున వ్రాలెను? వలదని మిత్రుడు సుబుద్ధి చెవినిలు కట్టుకొని పోరినను నిరాకరించి పిన్నతల్లియింట సారంగుడు, కాలచోదితముగ ప్రవేశించెను.

మర్మగర్భముగ "మందిరమున జొచ్చిన పావురమెందు పోగలదని" హెచ్చరించినది చిత్రాంగి. శయ్యామందిరమునకు దారితీసినది. చిత్తరువుల జూపించి తనప్రేమ వెలిబుచ్చినది పాదములంటి బ్రతిమాలినది. నిరాకరించిన చిక్కులకు లోనగుదువని బెదరించినది. లాభమేమున్నది? "కలంచునే సతుల మాయల్ ధీరచిత్తంబులన్."

తా నాడబోవు నాటకమునకు హేమ అంతరాయము కావచ్చునని చిత్రాంగి దానిని బంధించినది.

వేటనుండి వచ్చిన వృద్ధరాజునకు చిత్రాంగి పురివెట్టినది. వృద్ధుడు ప్రణయాంధుడు. లేకలేక కల్గిన యేకపుత్రుని నాల్గు ఝాములలో కరపాదఖండన మొనరింపచేసెను. కన్నతల్లి రత్నాంగి కడుపు దుఃఖము, పూర్ణగర్భిణి చంద్రసేన మిత్రుడు సుబుద్ధి, ప్రజలు. అబ్బ! ఎందరిని గోడుమనిపించినది చిత్రాంగి. కాదు కామాంధుడు వృద్ధుడే కారణము.

హేమవలన నిజము బయల్పడినది. ఎట్లు? సారంగునకు శిక్ష తప్పలేదు. చిత్రాంగి సారంగుని ననుసరింప నిర్ణయించుకొనినది. కడకు తాను పుష్పమాలాలంకృతమొనర్చిన ఖడ్గమునకే శరీరమర్పించినది. ఆహా, ఏమి జీవితము! అట్టి సృష్టివలన భగవంతుడానందించునదేమో ఎవరికెరుక,

మీననాథసిద్ధునిప్రభావమున సారంగుడు అక్షతపురత శరీరుడై పురముచేరి పట్టాభిషిక్తుడయ్యెను.

ఓం శాంతిః సమాప్తము.

సారంగధర

రత్నాంగి:—	హిం. భైరవి-దాద్రా

అమృత రసప్రదాయి, అమలచరిత వందనమో ॥అమృ॥
గోమాతా బ్రోవరావె ప్రేమాంచితదృష్టిబఱపి
హే పవిత్ర హృదయా నన్ కృపగనుమో మాతా ॥అమృ॥

రాజు:—	భైరవి

చంద్రోద్భాసిత శేఖరే స్మరహరే గంగాధరే శంకరే
సర్పైర్భూషిత కర్ణ కంఠకుహరే నేత్రోత్థ వైశ్వానరే
దంతిత్వక్ కృతసుందరాంబరధరే త్రైలోక్యసారే హరే
మోక్షార్థంకురు చిత్తవృత్తి మఖిలామ్ మంత్రైస్తు కింకర్మభిః

రత్నాంగి:—	హిం. కాఫీ-త్రితాల్

ఈశా యికబ్రోవగదే యీదీనను
వ్రతముల ఫలంబిక గతించెనా ॥ఈశా॥
ఎంత తపించితిమో యెఱుంగరో
కనికరమున కష్టజాలవుగా ॥ఈశా॥

రాజు:—	బిలహరి

సతతంబున్ నను భక్తిగొల్చు ప్రజ, నా సౌఖ్యోన్నతుల్ గోరుధీ
యుతులౌ మంత్రులు క్రూరవైరి నృపభేదోద్యోగులౌ వీరసం
తతియున్నన్ కులవర్ధనున్ సుతు మహాత్మా కాంచగాలేని జీ
వితమే దుఃఖభరంబు తెల్పవలెనా మీబోంట్ల కేనియ్యెడన్

రత్నాంగి:—	శంకరాభరణము-రూపకము

సుగుణాకర అరిభీకర సుందరాంగ లాలి
శశిధర శంకర ధీర స్మరహర హర లాలి

చిత్రాంగి:—	బేగ్-ఆది

ఈవనలతికలాహా మోదమా ॥ఈ॥
వివిధ పుష్పిత వీథన లౌరా
బ్రహ్మానంద మహో ॥ఈ॥
శ్రుతివేయంబా శుకపికరవముల్
శాంతిన్ బొందన్ సౌఖ్యంబౌగా
భారంబౌ ఫల వాటికలౌరా
బ్రహ్మానంద మహో ॥ఈ॥

చంద్రసేన:— కానడ

జగమునందున నిజయశశ్చంద్రికలను
వెలుగఁ జేయుచున్న సాధ్వీలలామ
దేవి రత్నాంగి యని నీవు తెల్పుచుండు
నా మెకోడలనౌట కామ్యంబుకాదె.

రత్నాంగి:— కానడ

తరుణీముఖ్యలక్షణములె సిద్ధాంతపఱచు
సద్యశంబును చేకూర్చు సాధ్వియనుచు
అట్టి గుణరాశి కోడలౌ నట్టి నాదు
భాగ్యమెంతని వర్ణింప వశము తనయ.

చిత్రాంగి:— యమన్ కల్యాణి—ఆది

మోహనాకారా నిన్ పొల్పనా
వశమౌనా భరియింప
మారాకారా మరువగతరమా
నిను ప్రేమార గనుటెన్నటికో ॥మో॥

రాజు:— తోడి

ప్రతియౌనే శరదిందుబింబము ముఖాబ్జాతంబుతో నీ తనూ
ద్యుతికిన్ సాటియె మేఘనిర్గతపు విద్యుత్కాంతి నీలాళిసం
తతులున్ నిల్వగనోపునే కురుల సౌందర్యంబు ప్రేమలన్ భళీ
యితరంబేదియు పోల్పగా దగదుపో యితన్వి చిత్రాంగియే.

చిత్రాంగి:— సరస్వతి

అగ్నిసాక్షిగ పరిణయమాడిట్టి
మగని కనబ్రాము సుతుగోరదగునె మనస

సింహేంద్ర మధ్యమ

చిరవిరహ శోకభార విశీర్ణహృదయ
నెట్లు నిను గూడకేను జీవింపగలను

చిత్రాంగి:— పహాడి

స్మరణమె నాతారకమాగా ॥స్మ॥

రాజు:— కేదారగౌళ

విరియన్ బూచిన పుష్పగుచ్ఛముల తావిన్ జల్లు నా పూవుటో
వరిలో తుమ్మెదఝుంకృతుల్ వినగనిల్వన్ లేని నీ నేడ, నా
శరభ వ్యాఘ్రవరాహసింహకరిణీ సంక్షోభితారావ భీ
కరవింధ్యాటవులేడ, చేల యిటులన్ కాంక్షింపగా జెల్లునే.

ఆటవికుల నృత్యము

దండాలు దండాలు మాసామొ ♦ మాదొడ్డసామొ
సల్లంగ యేలేటి దాతవయ్యో ♦ మాదాతవయ్యో
కాపాడి రక్షించు కన్నతండ్రో ♦ మము కన్నతండ్రో
యెయ్యేలు వర్ధిల్లి యేలు పెబువా ♦ మమ్మేలు పెబువా.

చంద్రసేన:— మాండ్ - మిశ్ర.

శుకపికమయూర మధురామృత సుస్వరా సుఖగీతలాహా
కుసుమితలతా నికుంజములున్ పరిణత ఫలభారా సతమా
తరువర దివ్యశోభి తావనా దేవి వనదేవి వైభవంబున్ ॥శుక॥

సారంగధర:— కాఫి

స్వర్లోకవాహినీ జలములపై తేలియాడెడి
కోదమరాయంచయనగ
జలధరమత్తకుంజర రాజగమన
చలియించుచున్న ఉత్పలమనంగ
తాండమూర్తియా చండీశుమౌళిపై
వెలుగొందునట్టి క్రొన్నెలయనంగ
విమతులు నలియింప వినువీధి కెగబ్రాకు
నసహాయ శూరుని యశమనంగ
వివిధ గతులను నాకాశ వీధి కెగసి
కలదు లేదను సంశయములను ద్రోసి
తేత మబ్బుల దాగుడు మూతలాడి
భ్రమయ జేయుచునుండె నా పావురంబు.

సుబుద్ధి:— బేగడ

రాజిపు డూరలేదు, చెలి ప్రాయపుబిత్తరి నీవు రూపరే
ఖాజితమన్మథుండ వటు గావున పోదగదయ్యా నీవు నో
రాజకుమార యొక్కడి పరాకిటు చూడగదయ్యా భామినీ
రాజుల చిత్తముల్ తెలియరా దెటుబో యెటువచ్చునో కథా.

చిత్రాంగి:— మయూరధ్వని

రాగసుధారస పానముజేసి రంజిల్లవే ఓ మనసా ॥రాగ॥
యాగ యోగత్యాగ భోగఫలములొసంగె ॥రాగ॥
సదాశివమయమగు నాదోంకార స్వరవిదులు
జీవన్ముక్తులని తెలిపె.

చిత్రాంగి:— డైలాగ్

తావకప్రేమసుధారసమీడరా మారసమానాకార

సారంగధర:—

మాతా నీవిటు పలుకగ నగునా పాతకమౌగాదా

చిత్రాంగి:—

పాతకమా నేబ్రతుకుట నిజమా ప్రణయుని గావుమురా ||తావ||

చిత్రాంగి:— భాగేశ్వరి

పరిణయ మాడనోచని యభాగ్యచరిత్రను, కన్నులార నీ
సురుచిర మోహనా కృతిని చూడగ జాలనియస్వతంత్రనై
విరహాదవానలార్చుల తపించుచునన్యశరణ్యనౌర యా
దరణము లేకయే కుసుమ ధన్వునికిన్ బలియాయ న్యాయమా

సారంగధర:— సింహేంద్రమధ్య

కొమరుం బ్రాయము రూపమున్ స్థిరమె లోకుల్ మెత్తురే విన్న దో
షము సుమ్మక్కట నావియమున్ వరుస లేశంబైన లెక్కింపవే
సుమకోదండుని పువ్వుబాణములకే శోషిల్లినన్ నిన్ను నా
యమువత్యుగ్రత ఖండ ఖండములు జేయున్ తల్లి యెట్లోర్తువో.

చిత్రాంగి:— మిశ్రకాఫి

మోమోటమా విశ్వ మోహనాకార ||మో||
మాటాడవేర మానసచోర మార ||మో||
మదనాగ్ని కోర్వనురకరుణింపవేర
శ్యామసుందర రార ప్రేమదీర్పవేర ||మో||

సారంగధర:—

కనుఎఱ్ఱజేసి యీ గర్జనలేల నీ
బెదరింపులికకట్టి పెట్టుకుమ్మ
మగని కూరిమి నెంచి తగమాయమాటల
పురివెట్టనాగుణ మెఱుగడమ్మ
నీకపటోక్తుల నేరాజు నమ్మినా యుచితజ్ఞులగు
మంత్రులుండరమ్మ
మంత్రులెల్లరు నీతిమంతులు గాకున్న
నిజము లోకులెఱుంగ నేరరమ్మ
పుడమిపై ధర్మ మడుగంటి పోయి, నీదు
కృతక మెదుర్జయంబయి కృపదొలంగి
విభుడు నామీద ఉరిశిక్ష వేయనున్న
నేమిసేయుదు నాపయి యీశ్వరాజ్ఞ

చంద్రసేన:— శంకర్

మంగళమో గౌరీ మాతా ॥మంగ॥
కరుణాసుగుణమా గిరివరతనయా ॥మంగ॥
సంసారార్ణవతరణి ఉమ అలివేణి
సౌఖ్యప్రదాయిని ॥మంగ॥

సారంగధర:— పూర్వి

దేవా, యిటులే తీరున నొసటన్ వ్రాసితివా నాపాపమెఱుంగవె ॥దే॥
నీతిపరత్వమే నేరమాయెగద మనగాదగదీ మాయజగంబున ॥దే॥

చంద్రసేన:— హిం. భైరవి

ప్రాణప్రదుండగు పతిని గనుటేడ ॥ప్రా॥
యేదైవమైన ॥ప్రా॥
ఆపదనయితి నా ఆర్తిని వినరా
హేపరమేశ్వర యెటుకాచెదవో ॥ప్రా॥

రత్నాంగి:— అసావేరి

దాక్షిణ్యమేగనవా దయాళో ॥దా॥
వ్రతముల ఫలమిదో గతిగా మారెన్
నాతరమా భరియింపగ నాదా ॥దా॥
లేక లేక, ఒకగా నొకసుతుడే
యీ కరణిని కోయింపగ నౌనా
పుత్రభిక్షమిడి బ్రోవగరాదా
వంశాంకురముకదా దయాళో ॥దా॥

రత్నాంగి:— కాళంగడ

ఇకనా బ్రతుకేలా తనయా అకట నిన్ను బాసి

రత్నాంగి:— కాళంగడ

ఎట్టి నిరుపేదరాలికో పుట్టియున్న
బ్రతికి యుందువు కొన్నాళ్లపాటు తనయ
యేల పుట్టితివన్న నిన్నీయకాల
మృతికినిడు పాపి రత్నాంగిసుతుడవగుచు.

రాజు:— సైపనా నా శంకరా నా పాపమే భరమాయెహో
కాలుడహహో కాంచునానన్ ఓపనోవా ఓహరా
తాపమా సంతాపమా నాపాపమా ॥సై॥

వైతాళికుడు:— పదం. కాళింగడ

అన్యచింతలేలా మనసా మూడు నాళ్ల బ్రతుకే
అన్యాయంబే విజయంబాయె ఆలోచించితివా
సర్వేశా యిక బ్రతుకగనేలా సత్యంబే లేదాయె ॥అన్య॥

సారంగధర:—

దేవా నీవే బ్రోవలేవ ప్రీతిన్, వినుతింపన్ వశమా విరాట్,
స్వరూపా లేశంబున్ నీలీలలన్ ॥దేవా॥
పాతకుడన్ భవజలధిన్ దాటన్ పావనరూపా బ్రోవ భరంబా
ఆనందమయా అఖిలాధారా పరమపురుష పాలింపగలేవా

మీనానాథుడు:— భీమ్‌పలాస్

పరేశా, మురారి, దయాసాగర సురనాథగేయ నతశ్రీధర ॥పరే॥
సుధాబ్ధిశయన సదానుగ్రహా, మధురావలోకన సత్యాగ్రహా
మణిహారహారి ప్రభావాకర ॥పరే॥

మీన:— మోహన

తల మేయెన్నటికేని పాగ్భవ విసిద్ధంబైన కర్మంబులన్
దొలగన్ ద్రోయగ సెట్టివానికిని సంతోషంబు దుఃఖంబులున్
కలకాలంబును కాపురంబులగునే కాంతామణిన్ బాసియూ
నలుదు గ్రాటవిలోన బాధపడడే నాలిగ్రహోద్దష్టుడై.

మీన, సారంగ, సుబుద్ధి:—

హేదినమణీ తరణి వేదవిదా ॥హే॥
కమలాప్తారుణ విమలశరీరా, జ్యోతిర్మయ రవి సుసుహితకర ॥హే॥
శాశ్వతప్రతిభాసాగర ద్యుమణీ భువనానంద దివిజనుత
పాలన సేయుము భాస్కరా ॥హే॥

రాజు:— సారంగ

కలదోయెన్నటికేని పుత్రుగను భాగ్యంబంచు రాత్రిందివం
బులు శోకించిన మాకుగల్గెనితడో పుణ్యాత్మ మీసత్కృపా
కలనన్ తొల్లి నిజంబెఱింగి సుతభిక్షన్ బెట్టి మావంశమున్
నిలుపన్ జేసితి రెట్లు మీఋణమికన్ నే దీర్పగా జాలుదున్.

భరత వాక్యము

మీన:—పుడమిపై ధర్మమిక పోషింపన్ బడును గాత మాత
శాంతియుశంబై సకలశుభదమై పాలింపన్ శ్రమపడుము
సుమారాభారత మాతన్ ప్రభూతన్ ॥పు॥

మంగళం పాట

మంగళం సర్వేశ సుహితగుణ తేజునకు
మంగళం కైలాసవాసునకును మంగళం
పార్వతీపతికి విశ్వేసునకు
మంగళం భక్త వశంగతునకు జయమంగళం నిత్య శుభమంగళం
జయా జయ మంగళం నిత్య శుభమంగళం.

The Modern Printers, Madras.